01 T & 02 T

## S.S.C. EXAMINATIONS - FIRST LANGUAGE (Telugu)

# BLUE PRINT FOR MODEL PAPER - 2024-25

**Subject :** TELUGU (First Language) **Max. Marks :** 100 **Time :** 3 hrs. 15 min

### I. విద్యా ప్రమాణాలు – భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన – ప్రతిస్పందన | 32 | 32% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 36 | 36% |
| 3. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### II. పాఠ్య భారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

| క్ర.సం. | పాఠ్యాంశాలు / విషయం | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | పద్యం | 20 | 20% |
| 2. | గద్యం (అపరిచిత గద్యంతో కలిపి) | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్యం / గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 07 | 08 | 56 | 56% |
| 2. | లఘు ప్రశ్నలు | 03 | 04 | 12 | 12% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 09 | 02 | 18 | 18% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 14 | 01 | 14 | 14% |
| | **మొత్తం** | **33** | | **100** | **100%** |

## IV. 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

| క్ర.సం. | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 32 మార్కులు | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 36 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(8)^1$ | – | – | $(8)^1$ | $(4)^1$ | – | – | – | – | $(8)^2$ | $(4)^1$ | – | – |
| 2. | గద్యం | $(8)^2$ | – | – | – | $(4)^1$ | – | – | – | – | $(8)^2$ | $(4)^1$ | – | – |
| 3. | ఉపవాచకం | $(8)^1$ | – | – | $(8)^1$ | $(4)^1$ | – | – | – | – | $(8)^2$ | $(4)^1$ | – | – |
| 4. | పద్యం/గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | – | – | – | $(8)^1$ | – | – | – | – | – | $(8)^1$ | – | – | – |
| 5. | భాషాంశాలు | | | | | | | | $(2)^9$ | $(1)^{14}$ | | | $(2)^9$ | $(1)^{14}$ |
| | **మొత్తం** | **32** | | | **24** | **12** | | | **18** | **14** | **56** | **12** | **18** | **14** |

★ బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

## V. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం. | ప్రశ్నల రూపం | మార్కులు | | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|---|---|
| **I.** | **అవగాహన - ప్రతిస్పందన** | 1. | పరిచిత పద్యం-ప్రశ్నలు (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | పద్య పాఠాలలోని చిన్న పద్యాలు. (ఆటవెలది, తేటగీతి, కందం) జవాబులు పూర్తి వాక్యరూపంలో ఉండాలి. |
| | | 2. | పరిచిత గద్యం-ప్రశ్నలు | 8 మా॥ | వ్యాసరూపం | గద్యపాఠాలలోని ముఖ్యమైన పేరాలు. జవాబులు పూర్తి వాక్యరూపంలో ఉండాలి. |
| | | 3. | ఉపవాచకం- కాండల పేర్లు | 8 మా॥ | వ్యాసరూపం | ఇచ్చిన వాక్యాలు ఏ కాండలకు చెందినవో గుర్తించి ఆ కాండల పేర్లు పూర్తి వాక్యరూపంలో రాయాలి. |
| | | 4. | అపరిచిత గద్యం- ప్రశ్నలు | 8 మా॥ | వ్యాసరూపం | ఏదేని అపరిచిత గద్యం/వ్యవహారరూపం **ఉదా :** పేరా, లేఖ, ప్రకటన, పోస్టర్, కరపత్రం, సంభాషణ, మొ॥ అంశాలు. వాటి కింది ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు పూర్తి వాక్యరూపంలో రాయాలి. |

**గమనిక :** ప్రతిపదార్థాలు, పద్యపూరణం-భావం, సంఘటనక్రమం వంటి వాటిని మార్పు చేయడమైనది. రామాయణం అన్ని కాండల నుండి వాక్యాలు ఇవ్వవచ్చును. 4 వాక్యాలు మాత్రమే ఇవ్వాలి.

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| **II.** | **వ్యక్తీకరణ - సృజనాత్మకత** | 5. | కవిపరిచయం | 4 మా॥ | లఘురూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 6. | నేపథ్యం / ప్రక్రియ | 4 మా॥ | లఘురూపం | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 7. | పాత్ర స్వభావం | 4 మా॥ | లఘురూపం | ఉపవాచకం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 8. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది | 8 మా॥ | వ్యాసరూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 9. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది | 8 మా॥ | వ్యాసరూపం | ఉపవాచకంలోని ఏ కాండ నుండి అయినా ఇవ్వవచ్చును. రెండు ప్రశ్నలూ ఒకే కాండ నుండి ఇవ్వరాదు. |
| | | 10. | సృజనాత్మక ప్రశ్న (అంతర్గత ఎంపిక ఉంది. | 8 మా॥ | వ్యాసరూపం | గద్యం నుండి ఒకటి, పద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. రెండు ప్రశ్నలు ఒకే భాగం నుండి ఇవ్వరాదు. లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రకటన, వర్ణన అభినందన పత్రము, వ్యాసము మొ॥వి. |
| **III.** | **భాషాంశాలు** | 11. | అలంకారం గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశాలలోని ముఖ్యమైన అలంకారాల నుండి ఇవ్వాలి. అలంకారం పేరు వాక్యరూపంలో రాయాలి. |
| | | 12. | పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి (పద్యం) పేరు రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూల పద్యాలు, పాఠ్యపుస్తకంలోని చుక్క గుర్తుగల పద్యాల నుండి ఇవ్వాలి. |
| | | 13 (అ) | అర్థం రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 13 (ఆ) | అర్థం గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 14 (అ) | పర్యాయపదాలు రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 14 (ఆ) | పర్యాయపదాలు గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 15 (అ) | ప్రకృతి రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 15 (ఆ) | వికృతి గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 16 (అ) | నానార్థాలు రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 16 (ఆ) | నానార్థాలు గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 17 (అ) | వ్యుత్పత్త్యర్థం రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 17 (ఆ) | వ్యుత్పత్త్యర్థం గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 18 | వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశం లోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి. |
| | | 19 | జాతీయానికి అర్థం/ సందర్భం రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశం లోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి. |
| | | 20 | సంధిపదాన్ని విడదీయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి ఇవ్వాలి. |
| | | 21 | సంధి పదాలను కలిపి రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 22 | పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 23 | సమాసపదానికి విగ్రహవాక్యం రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 24 | సమాసం పేరు గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 25 | ఆధునిక వచనరూపం గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పద్యభాగ పాఠ్యాంశాల నుండి ఇవ్వాలి. |

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 26 | వ్యతిరేకార్థక వాక్యం రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. |
| | | 27 | వ్యతిరేకార్థక క్రియను గుర్తించడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. |
| | | 28 | ఇచ్చిన సామాన్య వాక్యాలకు సంశ్లిష్ట వాక్యరూపాన్ని రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 29 | కర్తరి వాక్యానికి కర్మణి వాక్యం గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠాల నుండి ఇవ్వవచ్చును. లేదా సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 30, 31<br><br>32, 33 | ఇచ్చిన సామాన్య వాక్యాలు ఏ రకమైనవో రాయడం గుర్తించడం. | 1 మా॥<br>1 మా॥<br>1 మా॥<br>1 మా॥ | లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం | పాఠ్యాంశాల వెనుకనున్న వాటిని ఇవ్వవచ్చును. వాటి ఆధారంగా సొంతంగాను ఇవ్వవచ్చును. |

★ ★ ★

**01 T & 02 T**

# TELUGU (FIRST LANGUAGE)

## తెలుగు (ప్రథమభాష)

## మాదిరి ప్రశ్నపత్రము-2024-25

**(Model Question Paper-2025)**

**సమయం : 3 గం. 15 ని॥** | **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

### విభాగము-I

**అవగాహన - ప్రతిస్పందన** **(32 మార్కులు)**

**1. ఈ కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

ఏ నిమ్మెయి నుత్తమ వి
జ్ఞానోన్నతి వడయుటకు నిజంబగు మూలం
బైనది గలదొక ధర్మము
భూనుత ! యది దృష్టముగ నెఱిఁగింతున్

**ప్రశ్నలు :**

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అంటున్నారు ?
ఆ) పద్యంలో "భూనుత" అని ఎవరిని సంబోధించారు ?
ఇ) కౌశికునితో ధర్మవ్యాధుడు ఏమి తెలియజేస్తానన్నాడు ?
ఈ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**(లేదా)**

ఏ పట్టున విసువక ర
క్షా పరుడవు గమ్ము ప్రజల చక్కి విపన్నుల్
గూపెట్టిన విని తీర్పుము
కాపురుషుల మీద నిడకు కార్యభరంబుల్ ॥

**ప్రశ్నలు :**

ఉ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అంటున్నారు ?
ఊ) పాలకుడు ఏం చేయాలి ?
ఋ) ఆపదలో ఉన్నవారి పట్ల పాలకుడు ఎలా ప్రవర్తించాలి ?
ౠ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

ప్రసంగం సరళ వ్యావహారిక భాషలో ఉండాలి. తమ పాండిత్య ప్రకర్ష చూపించడానికి పెద్ద పెద్ద పదాలు వేసి శ్రోతల మెప్పును పొందాలనుకొంటారు కొందరు. కొన్ని సభల్లో అలాంటి భాషకు విలువ ఉండవచ్చును. కాని బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు ఎంతటి పండితుడైనా సరళ వ్యావహారిక భాషనే ఉపయోగించాలి. శ్రోతలు మనం చెప్పేవి వినాలని వస్తారు. కాని మన నుంచి భాష నేర్చుకోవడానికి సభలకు రారు.

**ప్రశ్నలు :**

అ) ప్రసంగంలో భాష ఎలా ఉండాలి ?

ఆ) కొందరు వక్తలు శ్రోతల మెప్పు కోసం ఏం చేస్తారు ?

ఇ) బహిరంగసభల్లో ఏ భాషను వాడాలి ?

ఈ) గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండలకు చెందినవో వాక్యరూపంలో రాయండి.** **8 మా.**

అ) మృగాన్ని ప్రాణాలతో పట్టుకోవాలని శతవిధాల ప్రయత్నించాడు శ్రీరాముడు.

ఆ) కైకేయి మాటలకు స్పృహ కోల్పోయాడు దశరథుడు.

ఇ) శ్రీరాముడి శోకాన్ని పోగొట్టే ప్రయత్నం చేశాడు సుగ్రీవుడు.

ఈ) దశరథుడు సపరివారంగా అయోధ్యకు చేరుకొన్నాడు.

**4. కింది సంభాషణను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

**ఉపాధ్యాయుడు** : పిల్లలూ ! ఫిబ్రవరి 21వ తేదికి గల ప్రత్యేకత ఏమిటో మీకు తెలుసా ?

**ధనుష్** : తెలియదు గురువు గారూ !

**అమృత** : నాకు తెలుసండీ ! ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం.

**ఉపాధ్యాయుడు** : బాగా చెప్పావు అమృతా ! నీవు చెప్పినది నిజం.

**గోకుల్** : ఆ రోజునే “అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఎందుకు జరుపుకోవాలి గురువుగారూ!

**ఉపాధ్యాయుడు** : ఒకప్పుడు తూర్పు బెంగాల్ ప్రాంతం పాకిస్థాన్ పాలనలో ఉండేది గోకుల్ ! పాకిస్థాన్ ఉర్దూను అధికారభాష చేయడం, బెంగాలీ భాషను నిర్లక్ష్యం చేయడం సహించలేని ప్రజలు తమ మాతృభాషను కాపాడుకోవడం కోసం 1952లో కులమతాలకు అతీతంగా ఉద్యమించారు. ఆ ఉద్యమంలో 5 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాల పాలయ్యారు.

**ధనుష్** : అవునా ! ఆ తర్వాత ఏమైంది ?

**ఉపాధ్యాయుడు** : ఆ ఉద్యమమే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఏర్పడడానికి కారణమైంది.

**అమృత** : అవును ధనుష్ ! నేను కూడా ఈ విషయం మా చిన్నాన్న ద్వారా తెల్సుకొన్నాను. ఆ అమర వీరుల త్యాగానికి గుర్తుగా ఫిబ్రవరి 21వ తేదీని యునెస్కో “అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా” 1999లో ప్రకటించిందని మా బాబాయ్ చెప్పారు.

**ఉపాధ్యాయుడు** : అవును అమృతా ! మనం కూడా మన "మాతృభాష"ను కాపాడుకోవడానికి, మన భాష గొప్పతనాన్ని అంతటా చాటడానికి కృషి చేయాలి.

**ధనుష్** :
**అమృత** : } మేం కూడా మన మాతృభాషయైన తెలుగు భాషాభివృద్ధికి నడుం బిగిస్తాం.
**గోకుల్** :

**ప్రశ్నలు :**

అ) సంభాషణ ఎవరి మధ్య జరుగుతోంది ?

ఆ) ఫిబ్రవరి 21వ తేది ప్రత్యేకత ఏమిటి ?

ఇ) మన మాతృభాష ఏది ?

ఈ) సంభాషణను అనుసరించి ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

## విభాగము-II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత** **(36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **3 × 4 = 12 మా.**

5. "ధూర్జటి" కవి గురించి రాయండి.
6. "వ్యాసం" ప్రక్రియ గురించి రాయండి.
7. "హనుమంతుడు" పాత్ర స్వభావం రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 8 = 24 మా.**

8. ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని మీ సొంతమాటల్లో రాయండి.

**(లేదా)**

"యుద్ధ విజేత" పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటలలో రాయండి.

9. వాలి సుగ్రీవుల నడుమ విరోధానికి గల కారణాలను రాయండి.

**(లేదా)**

రామ రావణ యుద్ధాన్ని వర్ణించండి.

10. కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

మీకు నచ్చిన ప్రకృతి దృశ్యాన్ని / మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని వర్ణించండి.

## విభాగము-III

**భాషాంశాలు** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **9 × 2 = 18 మా.**

11. సముద్రపుటలలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

**పై వాక్యంలో గల అలంకారాన్ని గుర్తించి వాక్యరూపంలో రాయండి.** **2 మా.**

12. తెలివి యొకింత లేనియెడఁ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్

**(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.)** **2 మా.**

13. అ) కానలలో క్రూర మృగాలుంటాయి.

**గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి.** **1 మా.**

ఆ) మన స్వప్నం సాకారం కావాలంటే బాగా కష్టపడాలి. **2 మా.**

**గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.** **1 మా.**

అ) సంపద ఆ) కల ఇ) వంశం ఈ) చదువు

14. అ) జాబు రాయడానికి ఆలస్యం చేయకు. వెంటనే నీ వివరాలన్నీ తెలియజేయగలవు.

**గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.** **1 మా.**

ఆ) మా పుత్రుడు ఉత్తమ గుణాలు కలవాడు. **2 మా.**

**గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.** **1 మా.**

అ) అల్లుడు, జామాత ఆ) తమ్ముడు, సోదరుడు

ఇ) కొడుకు, కుమారుడు ఈ) అన్న, అగ్రజుడు

15. అ) భగవంతుని బత్తితో పూజించాలి.

**గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం రాయండి.** **1 మా.**

ఆ) వైద్యుడు రోగుల పాలిట దేవుడు. **2 మా.**

**గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి.** **1 మా.**

అ) విబుధుడు ఆ) వెజ్జు ఇ) విదూషకుడు ఈ) వియ్యంకుడు

16. అ) మా <u>మిత్రుడు</u> చాలా ఉత్తముడు.

**గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.** 1 మా.

ఆ) <u>అమృతం</u> కోసం దేవదానవులు పాలసముద్రాన్ని చిలికారు. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.** 1 మా.

అ) పాలు, సుధ ఆ) విషం, గరళం ఇ) నెయ్యి, ఘృతం ఈ) వెన్న, నవనీతం

17. అ) <u>భాస్కరుడు</u> లోకానికి వెలుగునిస్తాడు.

**గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.** 1 మా.

ఆ) <u>వసుధ</u> అంతటా కీర్తిని వ్యాపింపజేసుకొన్నవాడు ధన్యుడు. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.** 1 మా.

అ) విశ్వమును ధరించునది (ధర్మం) ఆ) సర్వమును తెలిసినవాడు (పండితుడు)

ఇ) బంగారమును ధరించినది (భూమి) ఈ) మరణాన్ని పొందింపనిది (సుధ)

18. కవులు దేశభక్తిని ప్రబోధించే రచనలకు శ్రీకారం చుట్టడం మంచిది.

**వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.** 2 మా.

19. "చేజారిపోవు" – **ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.** 2 మా.

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **14 × 1 = 14 మా.**

20. ఎన్నడూ <u>నిష్ఠురోక్తులు</u> పలుకరాదు.

**గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.** 1 మా.

21. ముందు + చేయి **(సంధి పదాలను కలిపి రాయండి).** 1 మా.

22. మన వ్యక్తిగత విషయాలలో ఇతరులు జోక్యం కల్పించుకొంటే <u>అభ్యంతరం</u> చెప్పి తీరాలి.

**గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.** 1 మా.

అ) అత్వ సంధి ఆ) గుణసంధి ఇ) వృద్ధిసంధి ఈ) యణాదేశ సంధి

23. విజయం పొందాలంటే శక్తిసామర్థ్యాలు ఉండాలి.

**గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.** **1 మా.**

24. కుటిలబుద్ధి గలవారికి చివరికి దక్కేది శూన్యం.

**గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.** **1 మా.**

అ) విశేషణ పూర్వపద కర్మధారయం ఆ) సంభావనా పూర్వపద కర్మధారయం

ఇ) విశేషణ ఉభయపద కర్మధారయం ఈ) ఉపమాన పూర్వపద కర్మధారయం.

25. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె

**ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.** **1 మా.**

అ) ధర్మవ్యాధుడు కౌశికునితోడ నిట్లనినాడు.

ఆ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అన్నాడు.

ఇ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇట్లా యన్నాడు.

ఈ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇట్లు అనినాడు.

26. ఆ రోజు నాటకం ప్రదర్శించారు.

**ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.** **1 మా.**

27. కింది క్రియాపదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి రాయండి.

అ) చూసి ఆ) చూడక

ఇ) చూస్తే ఈ) చూస్తూ

28. రేష్మ ఆసుపత్రికి వెళ్ళింది. రేష్మ పరీక్షలు చేయించుకుంది. **1 మా.**

**(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)**

29. వారు పిల్లవాడిని కాపాడారు. **1 మా.**

**సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.**

అ) వారిచే పిల్లవాడిని కాపాడారు.

ఆ) పిల్లవాడు వారిచే కాపాడబడ్డాడు.

ఇ) పిల్లవాడిని వారిచే కాపాడారు.

ఈ) పిల్లవాడు వారిని కాపాడబడ్డాడు.

30. పదిరోజులుగా నీవు ఎక్కడికి వెళ్ళావు ?

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.** **1 మా.**

31. ఇపుడు వర్షం కురుస్తుందో, కురవదో.

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.** **1 మా.**

అ) ఆశ్చర్యార్థకం ఆ) నిశ్చయార్థకం ఇ) సందేహార్థకం ఈ) ప్రశ్నార్థకం

32. పాపాయి నడువగలదు.

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.** **1 మా.**

33. మీరందరూ ఆడుకోవచ్చు.

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.** **1 మా.**

అ) అనుమత్యర్థకం ఆ) నిశ్చయార్థకం ఇ) సామర్థ్యార్థకం ఈ) ఆశీరర్థకం

★ ★ ★